అబ్దుల్‌కలాంకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: మాజీ రాష్ట్రపతి, దివంగత డా. అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ఎల్లమ్మబండ గుడ్‌విల్ హోటల్ వద్ద శనివారం ఘనంగా నివాళులర్పించారు. కలాం విగ్రహానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేశారు. అనంతరం పేదవారికి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్, సయ్యద్, జి.రవి, జగదీష్, నాగేష్‌గౌడ్, రాజు, మహేష్, నజీర్, జనార్దన్, ఖలీం, అర్జున్, సలీం తదితరులు పాల్గొన్నారు.

పంచశీల పాఠశాలలో..

మూసాపేట: మూసాపేటలోని పంచశీల పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ట్రస్మా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్మా కూకట్‌పల్లి అధ్యక్షుడు కమలాకర్‌రావు, పంచశీల స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్, విజ్ఞాన్ స్కూల్ కరస్పాంటెండెంట్ నిర్మలారెడ్డి పాల్గొన్నారు.


పంచశీల పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తనికెళ్ల భరణికి సన్మానం


తనికెళ్ల భరణిని సన్మానిస్తున్న అంజిరెడ్డి

మోతీనగర్: ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణిని ఆయన నివాసంలో శనివారం మోతీనగర్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మాజీ అధ్యక్షుడు నల్లమాల్పు అంజిరెడ్డి తన మిత్రులతో కలిసి సన్మానించారు. తనికెళ్ల భరణికి వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుబ్బరామయ్య, బ్రహ్మానందరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌లు

ఆల్విన్‌కాలనీ: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ. 63,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం కార్పొరేటర్‌లు శ్రీనివాసరావు, గంగాధర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, చిట్టిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బాల నరసయ్య, స్వామి, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

రోడ్ల పనులకు మోక్షమెప్పుడో..?

అధ్వానంగా మట్టి రోడ్డు


నందనవనం కాలనీకి వెళ్లే రోడ్డు



గుంతలమయమైన రహదారి

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధ్వానంగా మట్టి రోడ్లు
- రాకపోకలకు వాహనదారుల తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మట్టి రోడ్లతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీల నుంచి కార్పొరేషన్‌గా మారిన తర్వాత కూడా ఇప్పటికీ పలు కాలనీలు, బస్తీల్లో మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. మరోవైపు నూతన రోడ్లు వేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించాలంటేనే జంకుతున్నారు. ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంతల రోడ్లతో అవస్థలు..

మట్టి రోడ్లతో పాటు, ప్రధాన రోడ్లపై ఏర్పడిన గుంతలతో ప్రజలు, వాహనదారులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. గుంతల్లో పలువురు పడి ప్రమాదాల బారిన పడుతున్నాప్పటికీ పట్టించుకునే వారే లేరని వాపోతున్నారు.

తవ్విన రోడ్లకు మరమ్మతులేవి..?

కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి పనుల కోసం తవ్విన రోడ్లకు సకాలంలో మరమ్మతులు చేపట్టడంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెలల తరబడి గుంతలు పూడ్చకుండా ఉంటున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. మంజీరా నీటి పైపులైన్లు, డ్రైనేజీ లైన్ల కోసం, డ్రైనేజీ మరమ్మతుల కోసం ఇలా వివిధ అవసరాల కోసం తవ్విన రోడ్లకు మరమ్మతులు చేయడం లేదు. ప్రభుత్వం వర్షాకాలానికి ముందే రోడ్ల మరమ్మతులు, ఇతర తవ్వకాలు ఉంటే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్ర స్థాయిలో అధికారులు మాత్రం వాటిని అమలు చేయడం లేదు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వెంటనే నూతన రోడ్లతో పాటు, మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


సాయినగర్‌లో డ్రైనేజీ పైపు లైన్ కోసం తవ్విన రోడ్డు


ఆదిత్య గార్డెన్స్ నుంచి నిజాంపేట్ వెళ్లే రోడ్డు దుస్థితి


బాచుపల్లి ప్రాంతంలో మట్టి రోడ్లు..


చీరెలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కళాసిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో కళాసిల్క్ వస్త్ర ప్రదర్శనను శనివారం నిర్వాహకులు వికాస్ జైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేనేత కళాకారులని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో చేనేత వస్త్ర హస్తకళా వస్తువుల ప్రదర్శన ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పోచంపల్లి చీరెలు, బెడ్ షీట్స్, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని, రాజస్థాన్, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, ధర్మవరం చీరెలు, కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చికెన్ వర్క్ కుర్తాస్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, యువత మెచ్చే విధంగా వస్త్ర ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ ప్రదర్శన కొన్ని రోజుల వరకు కొనసాగుతుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


చేనేత వస్త్ర హస్తకళా వస్తువుల ప్రదర్శనను ప్రారంభిస్తున్న వికాస్‌జైన్ తదితరులు

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి


మాట్లాడుతున్న కొలన్ హన్మంతరెడ్డి

నిజాంపేట్: అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. నిజాంపేట్‌కు చెందిన యునైటెడ్ చర్చి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సంస్థ చైర్మన్ కల్లోజి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం హన్మంతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించిన హన్మంతరెడ్డి వారికి తన సహాయ సహకారాలు ఉంటాయని హామీనిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్ చైర్మన్ బిషప్ గోడి శేఖర్, చీఫ్ పట్రన్ ఈట ప్రదీప్ శ్యామ్, నూతన కమిటీ అధ్యక్షుడు పాస్టర్ జెఫన్యా, జనరల్ సెక్రెటరీ పాస్టర్ దయానిధి, ట్రెజరర్ పాస్టర్ విజయ్‌కుమార్, పాస్టర్ మురళీ నాయక్, పాస్టర్ పరిశుద్ధరావు, రవికాంత్, జెర్మియా, విజయ్‌కుమార్, టేకుమూడి తదితరులు ఉన్నారు.

ప్రణీత్ అంటిలియా గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు..

రోడ్డు సమస్యను పరిష్కరించాలని పలువురు హన్మంతరెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు. నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



పాఠశాలలో ఘనంగా బోనాలు

మూసాపేట: శ్రీహరి నగర్‌లోని మౌంట్ లిటేర కిడ్జ్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని, పోతరాజుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్ల పరిశీలన


అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి గ్రామంలో ఆదివారం చిత్తారమ్మ బోనాల సందర్భంగా వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

డీజీఎంకు శుభాకాంక్షల వెల్లువ



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ డిపార్టుమెంట్‌లో బదిలీపై వచ్చిన డీజీఎం నాగప్రియని మాధవరం కాలనీ అధ్యక్షుడు వీరస్వామి, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు హరికృష్ణ శనివారం కలిసి సత్కరించారు. పూలమొక్కను అందజేశారు. కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ మేనేజర్ ప్రశాంతి పాల్గొన్నారు.

కాలనీల సమస్యలు పరిష్కరిస్తాం


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్, రాంనరేష్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ బోనాల ఏర్పాట్లు పూర్తి

మూసాపేట: మూసాపేట చిత్తారమ్మ తల్లి ఆలయ బోనాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీనివాస్‌రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఆదివారం తెల్లవారుజాము నుంచే అమ్మవారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాకింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు 5 క్వింటాళ్ల పులిహోరాతో పాటు 5 రకాల ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్

మూసాపేట: పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ అన్నారు. జనతానగర్‌లో శనివారం ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పర్యటించారు. దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వ ఉంచే డ్రమ్ములు, డబ్బాలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేష్‌గౌడ్, డాకన్న, ఐలయ్య, ఎర్రస్వామి, శ్రీనివాస్, కృష్ణయాదవ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బోనాలు



మోతీనగర్: సంస్కృతి, సంప్రదాయాల గురించి పండుగలు, పర్వదినాలను నేటి తరానికి వివరించాలని శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ కరస్పాంటెండెంట్ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్, వివేకానందనగర్‌లోని పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బాలికలు అమ్మవారి వేషధారణ, బాలురు పోతరాజుల విన్యాసాలతో నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం వరకు బోనాలతో ముందుకు సాగారు. కార్యక్రమంలో చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్రేకులు ఫెయిల్.. ఫుట్‌పాత్ పైకి లారీ

ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు



ఆల్విన్‌కాలనీ: వేగంగా దూసుకొస్తున్న ఓ లారీ బ్రేకులు ఫెయిలై అదుపుతప్పి ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లింది. ఈ ఘటన వివేకానందనగర్ కమాన్ వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగింది. పటాన్‌చెరు నుంచి కూకట్‌పల్లి వైపు భారీ లోడ్డుతో లారీ వస్తుంది. కూకట్‌పల్లి వివేకానందనగర్ కమాన్ వద్ద రహదారిపై బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన లారీ ఫుట్‌పాత్ పైకి దూసుకెళ్లింది. దీంతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు. లారీ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

రిమాండ్‌కు తరలింపు

దుండిగల్: దుండిగల్ మున్సిపల్ గాగిల్లాపూర్ కౌన్సిలర్ భర్తను దుండిగల్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కౌన్సిలర్ కుంటి అరుణ భర్త నాగరాజును గతంలో ఉన్న కేసు విచారణ విషయమై హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే నాగరాజు అటెండ్ కాకపోవడంతో అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. దీంతో కోర్టు ఆదేశాలతో శనివారం దుండిగల్ పోలీసులు నాగరాజును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా బోనాలు


బోనాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆలయ కమిటీ

ఆల్విన్‌కాలనీ: సాయినగర్ వెస్ట్ కాలనీలోని ఎర్ర పోచమ్మ అమ్మవారికి శనివారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధికారెడ్డితో కలిసి విద్యార్థులు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సాయినగర్ వెస్ట్ ప్రెసిడెంట్ గుండడి ప్రభాకర్, శివరాజ్ గౌడ్, సుబ్బారావు, శ్రీధర్‌రావు, సంతోష్, ఉమాకాంత్, పంతులు శ్రీధర్ స్వామి, డాక్టర్ రాధారెడ్డి పాల్గొన్నారు.